

19న తాలూకా ఎన్‌జిఒ యూనియన్ ఎన్నికలు

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు పాత తాలూకా ఎన్‌జిఒ యూనిట్ ఎన్నికలు ఈ నెల 19వ తేదీ మధ్యాహ్నం 2 గంటలకు లయన్స్ కమ్యూనిటీ హాల్లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చోడగిరి శ్రీనివాసరావు, నెరుసు వెంకట రామారావు తెలిపారు. ఈ మేరకు గురువారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికలకు తణుకు తాలూకా ఎన్‌జిఒ యూనిట్ అధ్యక్షులు కెవి.నరసరాజు, కార్యదర్శి కె.సత్యనారాయణ ఎన్నికల అధికారులుగా, జిల్లా ఉపాధ్యక్షులు పి.శ్రీనివాసరావు ఎన్నికల పరిశీలకులుగా వ్యవహరిస్తారని తెలిపారు. ఈ ఎన్నికలలో పాలకొల్లు తాలూకా పాలకొల్లు, పోడూరు, ఆచంట మండలాల్లో ఉద్యోగులందరూ పాల్గొనాలని అధ్యక్షులు గుడాల హరిబాబు, కార్యదర్శి వేగేశ్న మురళీకృష్ణంరాజు, అసోసియేట్ అధ్యక్షులు ఎంఆర్‌కె.రాజు కోరారు.

ముగిసిన సిఐటియు జిల్లా మహాసభ

ప్రజాశక్తి - పాలకొల్లు

పట్టణంలోని అంబేద్కర్ భవనంలో 2 రోజుల పాటు జరిగిన 12వ జిల్లా సిఐటియు మహాసభ గురువారం సాయంత్రం ముగిసాయి. మొత్తం 8 అంశాలపై రోజంతా చర్చ జరిగి తీర్మానాలు చేశారు. ఆశా కార్మికుల సమస్యలపై ఎ.అరుణ, స్కీం వర్కర్ల సమస్యలపై కె.తులసి, రైస్‌మిల్ వర్కర్ల సమస్యలపై బి.వాసుదేవరావు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై మండా సూరిబాబు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. అసంఘటిత కార్మికుల సమస్యలపై జె.శ్రీను, వలస కార్మికుల సమస్యలపై పి.వి.ప్రతాప్, కొబ్బరి దింపు కార్మికుల సమస్యలపై టి.సత్యనారాయణ, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలపై అంజనేయులు తీర్మానాలు ప్రవేశ పెట్టారు. కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎంఎ గఫూర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఉమామహేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి డిఎన్‌విడి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు జెఎన్‌వి గోపాలన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కె.రాజా రామ్మోహన్‌రాయ్ చర్చల్లో పాల్గొన్నారు. మహాసభ నిర్వాహణకు జిల్లా కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, యలమంచిలి మండల కార్యదర్శి దేవ సుధాకర్, పట్టణ అధ్యక్షులు పురుషోత్తం కృషి చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం, మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్ హాజరయ్యారు. జిల్లా నలుమూలల నుంచి 280 మంది వివిధ రంగాల ప్రతినిధులు హాజరై చర్చల్లో పాల్గొన్నారు. సమావేశం అనంతరం కార్మికుల సమస్యలను పట్టణంలోని పలు ప్రాంతాల్లో ప్రతినిధులు ప్రచారం చేశారు.



పట్టణంలో సిపిఎం కార్మికుల సమస్యలపై ప్రచారం చేస్తున్న నేతలు

పలు సమస్యలపై చర్చ..

ఆక్వారంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై చర్చించారు. పరిశ్రమ లాభాల్లో ఉన్న కార్మికుల అభద్రత, అనారోగ్య సమస్యలు, తక్కువ వేతనాలు, చర్మ వ్యాధులపై చర్చ జరిగింది. స్కీం వర్కర్లపై పనిభారం, కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, అధికారుల వేధింపులు, ఎక్కడా లేని విధంగా జిల్లాలో వీడియో కాల్స్‌పై తీవ్ర చర్చ జరిగింది. రైస్‌మిల్లు కార్మికులు ఎదుర్కొంటున్న వలస కార్మికుల సమస్య, వేతన ఒప్పందాలపై యాజమాన్యం నిరంకుశ వైఖరి, చట్ట ప్రకారం వేతనాలు ఇవ్వకుండా తగ్గింపు, వలస కార్మికులకు చట్టాలు అమలు చేయక పోవడంపై చర్చించారు. భవన నిర్మాణ కార్మికుల నమోదు సరిగ్గా లేకపోవడం, బిల్డింగ్ సెస్ నుంచి ప్రమాద సమయంలో పరిహారం లేకపోవడం, కార్మికుల పిల్లలు విద్య, వివాహ స్కాలర్‌షిప్‌లు నిలిపివేతపై చర్చించారు. అసంఘటిత కార్మికుల సమస్యలకు సరైన చట్టాలు లేకపోవడం, ఉన్నా అమలు చేయకపోవడం, యాజమాన్యం దయా దాక్షిణ్యాలపై పరిహారం ఆధారపడడంపై చర్చించారు. వలస కార్మికులకు తక్కువ వేతనాలు ఇవ్వడం చనిపోతే నామమాత్రపు చెల్లింపు, చట్టాలు అమలు చేయక పోవడం చర్చించారు. కొబ్బరి దింపు కార్మికుల చట్టాలు అమలు చేయక పోవడం, నమోదు సరిగా లేకపోవడం, ఆరోగ్య సమస్యలపై చర్చించారు. కాంటాక్ట్ వర్కర్లను రెగ్యులర్ చేయాలనే దీర్ఘకాలిక డిమాండ్‌పై చర్చ జరిగింది.

సిఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలన

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

ఈనెల 21వ తేదీ సోమవారం నరసాపురం నియోజకవర్గంలో సిఎం పర్యటన సందర్భంగా ఏర్పాట్లను గురువారం కలెక్టర్ పి.ప్రశాంతి పరిశీలించారు. హెలీప్యాడ్, వాటర్ గ్రిడ్, ఆర్‌టిసి బస్టాండ్, ప్రభుత్వ హాస్పిటల్, సిఎం సభ జరిగే ప్రాంతాన్ని ఆమె పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం ప్రారంభించిన పనులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఆమె వెంట సబ్ కలెక్టర్ ఎం.సూర్యతేజ, తహశీల్దార్ ఎండి ఫాజిల్, అధికారులు ఉన్నారు.



హెలీప్యాడ్‌ను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ ప్రశాంతి

ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

యుటిఎఫ్ వినతి

ప్రజాశక్తి - భీమవరం

జిల్లాలోని ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి రామభద్రం, కోశాధికారి సిహెచ్ పట్టాభి రామయ్య డిమాండ్ చేశారు. పిఎఫ్, ఎపిజిఎల్ఐ, డిఎలు, సరెండర్ లీవ్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర శాఖ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈనెల 22న జిల్లా కలెక్టరేట్ల ఎదుట నిర్వహించనున్న ధర్నాకు సంబంధించి నోటీసును ఏలూరు జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో పరిపాలన అధికారి బి.రమాదేవికి గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఉద్యోగులు, ఉపాధ్యాయుల పిఎఫ్ లోన్లు, ఫైనల్ పేమెంట్లకు సంబంధించి ఇప్పటి వరకూ దాదాపు రూ.30 కోట్లు గత ఏప్రిల్ నుంచి బకాయిలు ఉన్నాయని తెలిపారు. బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎపిజిఎల్ఐ లోన్లు, ఫైనల్ పేమెంట్లకు సంబంధించి సుమారు రూ.20 కోట్లు బకాయిలు ఉన్నాయని, వాటిని కూడా విడుదల చేయాలని, అలాగే డిఎ, ఎర్నడ్ లీవ్ బకాయిలు, జిఐఎస్ సంబంధించిన పెండింగ్ బకాయిలు సుమారు రూ.62 కోట్లు ఉన్నాయని వీటిని కూడా విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఎకెవి.రామభద్రం, కోశాధికారి సిహెచ్.పట్టాభిరామయ్య, ఏలూరు జిల్లా అధ్యక్షులు ఆర్.రవికుమార్, ప్రధాన కార్యదర్శి పివి.నరసింహారావు, కోశాధికారి షేక్ ముస్తఫాలీ, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విబివిఎస్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.



పరిపాలన అధికారి రమాదేవికి ధర్నా నోటీసు అందిస్తున్న నాయకులు

అత్తిలి : ఈ నెల 22వ తేదీన యుటిఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న ఉమ్మడి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నాకు మండలం నుండి అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు, ఉద్యోగులు పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని యుటిఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు స్వామి, అప్పలరాజు గురువారం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పిఎఫ్, ఎపిజిఎల్ లోన్లు, సరెండర్ లీవ్ ఎన్ క్యాష్, పెన్షన్ బకాయిలు, మెడికల్ రీయింబర్స్ మెంట్ బిల్లులు, డిఎ బకాయిలు తదితర చెల్లింపులు చేయాలని డిమాండ్ చేస్తూ జరిపే ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు : డిఎస్‌పి శ్రీనాథ్

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ర్యాగింగ్‌కు పాల్పడితే చర్యలు తప్పవని భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ హెచ్చరించారు. స్థానిక వాసవీ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం సాయంత్రం జరిగిన అవేర్ నెస్ ఆన్ యాంటీ ర్యాగింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ర్యాగింగ్ వల్ల ఎదురయ్యే దుష్పరిణామాలపై అవగాహన లేకపోవడం వల్ల విద్యార్థులు తెలియకుండానే ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తోందని తెలిపారు. ర్యాగింగ్ అంటే ఏంటి, ర్యాగింగ్ చేయడం, ర్యాగింగ్‌ను ప్రోత్సహించడం లేదా ర్యాగింగ్ ఘటనలో పాలు పంచుకోవడం, శిక్షలు తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థుల దృష్టిలో ర్యాగింగ్ చాలా చిన్నదిగా అనిపించొచ్చని తెలిపారు. ర్యాగింగ్ తీవ్రతను బట్టి కనీసం ఆరు నెలల నుండి పది సంవత్సరాల వరకూ జైలు శిక్ష ఉంటుందన్నారు. అంతే కాకుండా ర్యాగింగ్ నేరంలో శిక్ష అనుభవించి బయటకొచ్చిన తరువాత ఎక్కడా చదువు కోవడానికి వీలు లేని పరిస్థితికి దారితీసి విలువైన జీవితంతో పాటు భవిష్యత్తును కోల్పోతారన్నారు. విద్యార్థులు బాగా చదువుకోవాలన్నారు. ర్యాగింగ్ వల్ల ఇబ్బంది పడితే విభాగాధితి, ప్రిన్సిపల్, మేనేజ్‌మెంట్ దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. అప్పటికీ పరిష్కారం లభించకపోతే వెంటనే సమీపంలోని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. రూరల్ ఇన్‌స్పెక్టర్ మూర్తి మాట్లాడుతూ చిన్నతనంలో చేసే పొరపాట్లు సరిదిద్దుకునే వీలుంటుందని, ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థులుగా పరిపక్వతతో మెలగాలని తెలిపారు. ర్యాగింగ్‌కు పాల్పడ్డారని నిరూపణైతే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్ఐ శ్రీనివాస్, కళాశాల పాలకవర్గ కార్యదర్శి చలంచర్ల సుబ్బారావు, టెక్నికల్ డైరెక్టర్ అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకర్‌రావు, డీన్ డాక్టర్ రాంబాబులతోపాటు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్

ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్ తనిఖీ

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కంట్రోల్ రూమ్‌ను జెసి మురళీ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఏ విధంగా కాల్స్ వస్తున్నాయి, వాటిని ఎక్కడ నమోదు చేస్తున్నారు, సమస్యను ఏవిధంగా పరిష్కరిస్తున్నారు, వచ్చిన కాల్స్ వివరాలను ఆయనపరిశీలించారు. కంట్రోల్ రూమ్ నంబర్ 8121676653కు వచ్చిన ఫోన్ ఏవిధంగా రిసీవ్ చేసుకుంటున్నారో, ఏ విధంగా చర్యలు తీసుకుంటున్నారో జెసి స్వయంగా పరిశీలించారు. ధాన్యం కొనుగోలులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా కాల్ వచ్చిన వెంటనే సంబంధిత అధికారులకు సమస్యను తెలియజేసి పరిష్కరించే విధంగా చర్యలు చూపెట్టాలని జెసి సిబ్బందికి సూచించారు.



కంట్రోల్ రూమ్ సిబ్బందితో మాట్లాడుతున్న జెసి మురళీ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాశక్తి - పెనుమంట్ర

రైతుల నుంచి ధాన్యం సేకరించేందుకు 40 కిలోలకు సరిపడా గోనె సంచులు మాత్రమే అందిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మాముడూరు, మార్టేరు రైతు భరోసా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచి గూడూరు దేవేంద్రుడు ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దళారుల నుంచి మోసపోకుండా ప్రభుత్వమే రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు.



ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వరరావు

రైతు వద్దకే వచ్చి ధాన్యం సేకరించి వాటిని కొనుగోలు చేస్తామన్నారు. రైతు నష్టపోకుండా మద్దతు ధర ప్రకారమే రైతులకు నిర్ణయించిన సమయానికే ఖాతాలోకి జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), ఎంపిపి కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసురెడ్డి), వైస్ ఎంపిపి వాసంశెట్టి కిరణ్ పాల్గొన్నారు.


మద్దతు ధర ఇవ్వాలని కౌలు రైతుల నిరసన

ప్రజాశక్తి - పెనుమంట్ర

కేరళ ప్రభుత్వం ప్రకటించినట్లు ధాన్యానికి మద్దతు ధర రూ.2,100 ఇవ్వాలని ఎపి కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు డిమాండ్ చేశారు. గురువారం ఆలమూరు రైతు భరోసా కేంద్రం వద్ద రైతు, కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో నిరసన తెలిపి వివిఎ దుర్గాప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం మండల కమిటీ సభ్యులు బాలాజీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సుబ్బరాజు మాట్లాడుతూ సార్వా కోతలు ప్రారంభమై 15 రోజులు కావస్తోందని, రైతులు ధాన్యాన్ని అమ్మకానికి సిద్ధంగా ఉంచినా ప్రభుత్వం ఏ రైతు భరోసా కేంద్రంలో కూడా ధాన్యం కొనుగోలు ప్రారంభించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక పక్క ఆకాశం మేఘావృతమై ఉండడంతో రైతులు ఆందోళన చెందుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ధాన్యం పట్టుబడి పట్టే వరకు రైతు బాధ్యత తీసుకున్నప్పటికీ ఎగుమతి, దిగుమతి, రవాణా రైతు భరోసా కేంద్రం ద్వారా నిర్వహించాలన్నారు. ప్రభుత్వమే రవాణా బాధ్యత తీసుకొని, గోనె సంచులు, కాటాలు రైతు భరోసా కేంద్రం వద్దనే అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఎం.లాజర్, తోట ధర్మారావు, డి.సత్యనారాయణ, గంటి నాగేశ్వరరావు, ది మంగన్న, రాము పాల్గొన్నారు



వివిఎకు వినతిపత్రం అందజేస్తున్న కౌలు రైతుల సంఘం జిల్లా అధ్యక్షుడు కూసంపూడి సుబ్బరాజు



ఉద్యోగులకు సిపిఎస్ విధానంపై అవగాహన కల్పిస్తున్న యుపిఎఫ్ నాయకులు

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - మొగల్తూరు

ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని యుటిఎఫ్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యుటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ప్రభుత్వ ఉద్యోగుల ఇళ్లకు వెళ్లి జిపిఎస్‌కు వ్యతిరేకంగా సంతకాలు సేకరించారు. సిపిఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు చింతపల్లి కృష్ణమోహన్, మండల అధ్యక్షురాలు పోలిశెట్టి కృష్ణకుమారి, కార్యదర్శి కొల్లాటి బ్రహ్మయ్య, సిపిఎస్ కన్వీనర్ గుడాల తాతారావు పాల్గొన్నారు.

మోడీతో చర్చించిన వివరాలు వెల్లడించాలి

ప్రజాశక్తి - పాలకొల్లు

పవన్ కళ్యాణ్ విశాఖలో ప్రధాని మోడీతో సమావేశంలో మాట్లాడిన వివరాలు వెల్లడించాలని ఎస్‌సి కమీషన్ సభ్యులు చెల్లెం ఆనంద ప్రకాష్ డిమాండ్ చేశారు. పట్టణంలోని ఎఎంసి కార్యాలయంలో ఆయన గురువారం మీడియాతో మాట్లాడుతూ త్వరలో రాష్ట్రానికి మంచి రోజులు అని మాత్రమే కలయిక తర్వాత పవన్ చెప్పారని చెప్పారు. రాష్ట్రానికి ప్రత్యేక ప్యాకేజీ, పోలవరంకు నిధుల వరద, కడప స్టీల్ ఫ్యాక్టరీకి అనుమతి, రాష్ట్ర ఆర్థిక లోటుభర్తీ, విశాఖ ఉక్కు ప్రయివేటీకరణ నిలుపుదల ఇలా ఏ విషయం గురించి చర్చించారో వెల్లడించాలని కోరారు. చంద్రబాబు వద్ద ప్యాకేజీ తీసికొని జగన్‌ను విమర్శిస్తున్నారని అన్నారు. గతంలో పవన్‌కు 6 శాతం ఓట్లు వచ్చాయని, ఈ సారి సున్నా శాతం వస్తాయని చెప్పారు.

లంపి స్కిన్ వైరస్‌పై కదిలిన యంత్రాంగం

చొదిమెళ్లలో పర్యటించిన పశుసంవర్ధక శాఖాధికారులు

ప్రజాశక్తి - ఏలూరుటౌన్

ఆవులకు లంపి స్కిన్ వైరస్ వ్యాప్తిపై జిల్లా అధికారులు కదిలారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు లంపి స్కిన్ ప్రబలినట్లు అనుమానిస్తున్న ఆవులున్న చొదిమెళ్ల గ్రామంలో పశుసంవర్ధక శాఖాధికారులు పర్యటించారు. యానిమల్ డిసీజ్ డయోగ్నస్టిక్ లేబరేటరీ అధికారులతో స్థానిక విఎఎస్, సిబ్బందితో కలిసి చొదిమెళ్లలో పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ జి.నెహ్రూబాబు సందర్శించారు. అనుమానిత పశువుల నమూనాలను సేకరించి, నిర్ధారణ కోసం భోపాల్ పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికే గ్రామంలోని పశువులకు సంబంధిత టీకాలు వేసి, అనుమానిత పశువులకు అవసరమైన చికిత్సను ప్రారంభించామన్నారు. ప్రస్తుతం పరిస్థితి అదుపులోనే ఉందన్నారు.అవసరమైన చికిత్స అందించడానికి, ఎల్ఎస్‌డి పట్ల రైతుకు అవగాహన కల్పించడానికి గ్రామాన్ని క్రమం తప్పకుండా సందర్శిస్తూ చర్యలు తీసుకున్నామన్నారు.

ఇచ్చిన హామీలన్నీ అమలు : ఎంఎల్‌ఎ గ్రంధి

ప్రజాశక్తి - వీరవాసరం

మెంటేపూడి గ్రామస్తులు ఇప్పటివరకూ రూ.2.24 కోట్ల మేరకు వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందారని ఎంఎల్‌ఎ గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం మెంటేపూడిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ రానున్న రోజుల్లో గ్రామాభివృద్ధికి మరిన్ని నిధులు వచ్చే అవకాశం ఉందన్నారు. గత ఎన్నికల్లో సిఎం ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నట్లు తెలిపారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులందరికీ ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. సచివాలయ వ్యవస్థతో ప్రభుత్వాన్ని ఇంటి ముందుకు తీసుకొచ్చిన ఘనత వైసిపికే దక్కుతుందన్నారు. అనంతరం రూ.36 లక్షలతో జల జీవన్ మిషన్ ద్వారా గ్రామంలో నీటి కుళాయిల పునరుద్ధరణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు కొల్లా సుధాకృష్ణ కుమారి ఓంకారం, చికిలే మంగతాయారు, యర్రంశెట్టి శ్రీనివాసరావు, గూడూరి ఓంకారం, గొలగాని సత్యనారాయణ, గోపిరాజు, అధికారులు పాల్గొన్నారు.



గ్రామస్తుల సమస్యలు తెలుసుకుంటున్న ఎంఎల్‌ఎ గ్రంధి

పెనుమంట్ర : నత్తా రామేశ్వరం శ్మశాన ఏరియా గృహ లబ్ధిదారులను ఎస్‌సి ఏరియాకు తక్షణం మార్చాలని అధికారులను ఎంఎల్‌ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు ఆదేశించారు. గురువారం గ్రామంలో గడపగడపకూ మన ప్రభుత్వ కార్యక్రమం సర్పంచి వెలగల ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా వాలంటీర్లతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి నుండి లబ్ధిదారులకు పథకాలు ఏ విధంగా అందుతున్నాయో తెలుసుకున్నారు. శ్మశానం వద్ద న్న లేఅవుట్‌లో లబ్ధిదారుల నిర్మాణాలు చేపట్టేందుకు ఆసక్తి చూపడం లేదని అధికారులు తెలిపారు. అయితే వారిని దగ్గరలో ఉన్న మరో లేఅవుట్‌కు తక్షణం మార్చాలన్నారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ ఎఎంసి ఛైర్మన్ వెలగల వెంకటరమణ (మిస్సమ్మ), ఎంపిపి కర్రి వెంకట నారాయణ రెడ్డి (వాసు రెడ్డి), గ్రామ అధ్యక్షుడు అయ్యప్ప రెడ్డి పాల్గొన్నారు.

నల్లీక్రీక్ డ్రెడ్జింగ్ చేసి పూడిక తీయాలి

పెదమైనవానిలంకలో మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - నరసాపురం

పెదమైనవానిలంక గ్రామ పరిధిలోని నల్లీక్రీక్ డ్రెడ్జింగ్ చేసి పూడిక తీయాలని మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం జిల్లా కార్యదర్శి జల్లి రామ్మోహన్‌రావు డిమాండ్ చేశారు. రాష్ట్ర మత్స్యకారులు, మత్స్యకార్మిక సంఘం ఆధ్వర్యంలో పెదమైనవానిలంకలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. బియ్యపుతిప్ప నుంచి పేరుపాలెంశివారు ఉప్పుటేరులో కలిసే విధంగా నల్లీక్రీక్ ఉప్పుటేరు కాలువను ఏర్పాటు చేసినట్లయితే నరసాపురం, మొగల్తూరు మండలాల్లోని వేల మంది మత్స్యకారులు చేపల వేటపై ఆధారపడి జీవించడానికి అనుకూలంగా ఉంటుందని ఎన్నోసార్లు అధికారులకు తెలిపినా ఫలితం లేదన్నారు. ఇకనైనా అధికారులు, నాయకులు స్పందించి ఆక్రమణకు గురైన నల్లీక్రీక్ కాలువ భూమి వెలికి తీయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిర్మాణం పూర్తయితే మత్స్యకారులు, మత్స్యకార్మికులకు ఉపాధి, ఆక్వా రైతులకు ఎన్నో ఉపయోగాలుంటాయని ఆయన అధికారులను కోరారు. రాబోయే బడ్జెట్లో మత్స్యకారుల సంక్షేమానికి రూ.5 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని, 70 శాతం సబ్సిడీతో మత్స్యకారులు సొసైటీలకు వేట సామగ్రి, మత్స్యసహకార సంఘాలకు ఒక్కో సొసైటీకి 20 లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పెదసింగు బాబూరావు, మైల రాధాకృష్ణ, మైల ముత్యాలరాజు, తిరుమలశెట్టి వెంకట్ రాజు, తిరుమాని ఏడుకొండలు పాల్గొన్నారు.



ధర్నా చేస్తున్న మత్స్య కార్మికులు

నేడు వీరవాసరంలో కబడ్డీ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - వీరవాసరం

ఈ నెల 18వ తేదీన వీరవాసరం ఎంఆర్‌కె జిల్లా పరిషత్ హైస్కూల్ వద్ద అండర్ - 17 బాల బాలికల కబడ్డీ జట్టు ఎంపిక నిర్వహిస్తున్నట్లు క్రీడా ఉపాధ్యాయుడు మల్లేశ్వరరావు గురువారం తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగే పోటీల్లో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నుంచి 15 నియోజకవర్గాల్లో వివిధ హైస్కూల్ నుండి క్రీడాకారిణులు పాల్గొంటారన్నారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న సర్పంచి

రూ.1.16 కోట్లతో అభివృద్ధి పనులు

ప్రజాశక్తి - వీరవాసరం

వీరవాసరం పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో సీసీ డ్రెయిన్లు, రోడ్లు, తదితర వాటిని రూ.1.16 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు సర్పంచి చికిలే మంగతాయారు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం సర్పంచి భూమి పూజ చేశారు. గ్రామంలో రూ.76 లక్షలతో సీసీ డ్రెయిన్లు, కల్వర్టులు, రూ.11 లక్షలతో గ్రావెల్ రోడ్లు, రూ.29 లక్షలతో సీసీ రోడ్లు వేయనున్నట్లు తెలిపారు. పంచాయతీ జనరల్ నిధులు, ఆర్థిక సంఘం నిధులతో ఈ పనులు చేస్తున్నామన్నారు. పంచాయతీ పరిధిలో చేస్తున్న అభివృద్ధి పనులకు గ్రామస్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచి బొను రుక్మిణీదేవి, ఎంపిటిసిలు వీరవల్లి ఉషారాణి, బొను సూర్నీరావు, కార్యదర్శి భూసారపు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు గుబ్బల సూర్నీరాణి, కుక్కల సత్యనారాయణ, పాలా నాగభూషణం, మద్దాల సత్యనారాయణమూర్తి, బొంతు రమేష్, వీరవల్లి రాధాకృష్ణ, గుబ్బల శ్రీను పాల్గొన్నారు.

కృష్ణ మృతి తీరనిలోటు

ప్రజాశక్తి - ఆచంట

సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి ఆచంట కచేరీ సెంటర్లో గురువారం వైసిపి నాయకులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసిపి రాష్ట్ర కార్యదర్శి వైట్ల కిషోర్‌కుమార్ మాట్లాడుతూ తెలుగు సినిమా స్వర్ణయుగంలో కృష్ణ అధ్యాయం మరువలేనిదని కొనియాడారు. కృష్ణ మరణం కళారంగానికి తీరనిలోటని కొనియాడారు. కార్యక్రమంలో ఆచంట సర్పంచి కోట సరోజిని వెంకటేశ్వరరావు, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పెచ్చేటి సత్యనారాయణ, కృష్ణ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.ప్రసాద్, షేక్ ఖాసిం పాల్గొన్నారు.

సుధాకర్ కుటుంబానికి సాయం

ప్రజాశక్తి - ఆచంట

కొడమంచిలి పంచాయతీ పరిధి టి.మెరకకు చెందిన ఇంజేటి సుధాకర్ ఇటీవల కరెంట్ షాక్‌తో మృతి చెందారు. ఈ సందర్భంగా శ్రీదుర్గాదేవి వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కేతా నాగాంజనేయులు, యూనియన్ నాయకులు గుత్తుల సత్యనారాయణ, కుసుమ అశోక్‌కుమార్ సుధాకర్ కుటుంబ సభ్యులను కలిసి యూనియన్ తరపున 25 కేజీల బియ్యం బస్తాతోపాటు, రూ.10 వేలు నగదు ఆ కుటుంబ సభ్యులకు అందజేసి ఓదార్చారు.

విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో 7, 8, 9 తరగతి విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు తెలిపారు. మన ఇళ్లు - మన పరిసరాలు, మన జాతీయ నాయకుల అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 325 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు 20వ తేదీన ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ చేతుల మీదుగా బహుమతులు అందజేస్తామని గ్రంథాలయాధికారి శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రత్తి వీరస్వామి, జనార్ధనారావు, సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

చలో రాజమండ్రిపై విస్తృత ప్రచారం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అఖిల భారత భవన నిర్మాణ కార్మిక సంఘాల సమాఖ్య జాతీయ 7వ మహాసభ రాజమండ్రిలో ఈనెల 26న జరగనున్న సందర్భంగా తాడేపల్లిగూడెంలో విస్తృత ప్రచారం కొనసాగుతున్నట్లు ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.సోమసుందర్ తెలిపారు. గురువారం పట్టణంలోని విజయ టాకీస్ సెంటర్లో ఆరు మకాముల కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు పాలూరి లక్ష్మణరావు మాట్లాడుతూ జాతీయ మహాసభల ప్రారంభం సందర్భంగా చలో రాజమండ్రి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఏరియా కమిటీ అధ్యక్షుడు పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి ర్యాలీకి వచ్చే కార్మికులకు వాహనాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మేస్త్రీలు దీనిపై దృష్టి పెట్టాలని కోరారు. యూనియన్ ప్రధానకార్యదర్శి పోలిరాతి ఆదినారాయణ, కోశాధికారి కాకర్ల రాంబాబు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

మురళీకృష్ణ పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - నరసాపురం టౌన్

నరసాపురం నియోజకవర్గ నాయకుడు చాగంటి మురళీకృష్ణ (చిన్న) పుట్టినరోజు గురువారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. నరసాపురం, మొగల్తూరు మండలాల నుంచి జన సైనికులు, వీర మహిళలు, చాగంటి చిన్న అభిమానులు పెద్ద ఎత్తున ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పుట్టినరోజు సందర్భంగా పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం సుమారు 300 మంది చాగంటి చిన్న ఫాలోవర్స్ రక్తదానం చేశారు. పాలకొల్లు రోడ్డులోని చాగంటి చిన్న గెస్ట్ హౌస్ వద్ద అభిమానుల మధ్య మురళీకృష్ణ భారీ కేక్ కట్ చేశారు. అనంతరం గెస్ట్ హౌస్ వద్ద సుమారు 2000 మందికి విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖ వ్యాపారవేత్తలు, రాజకీయ నాయకులు, జనసేన అభిమానులుపెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఇస్సాక్ మాదిగను కలిసిన పలువురు నాయకులు

ప్రజాశక్తి - పెనుమంట్ర

ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇస్సాకు మాదిగను మల్లిపూడిలో ఆయన నివాసం వద్ద పలువురు ఎంఆర్‌పిఎస్ నాయకులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా వర్క్ కమిటీ అధ్యక్షులు కనపాల పెద్దిరాజు మాదిగ మాట్లాడుతూ ఎస్‌సి రిజర్వేషన్ వర్గీకరణలో భాగంగా మన్య మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు వైజాగ్‌లో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసేందుకు నియోజకవర్గంలో ఎంఆర్‌పిఎస్ మండల నూతన ఇన్‌ఛార్జిలు నియమించాలన్నారు. గ్రామ, మండల కమిటీలు ఏర్పాటు చేసి రానున్న 2023 జనవరి ఆరో తేదీన బెంగళూరులో నిర్వహించే ఎంఆర్‌పిఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పెద్దిరాజు మాదిగ కోరారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ నాయకులు తొత్తరముడి శ్రీనివాస మాదిగ, ఆచంట మండల నాయకులు దిగమర్తి వెంకటేశ్వర మాదిగ, సీనియర్ నాయకులు ఖండవల్లి ఇమ్మానియేల్ మాదిగ, పెనుమంట్ర మండల నాయకులు శ్యాంబాబు మాదిగ పాల్గొన్నారు.

ఘనంగా లక్ష దీపోత్సవం

ప్రజాశక్తి - పాలకొల్లు

క్షీర రామలింగేశ్వర స్వామి ఆలయం లక్ష కార్తీక దీపోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నారు. కార్తీక శోభ చూసేందుకు గురువారం రాత్రి ప్రజలు పెద్ద ఎత్తున పెద్ద గోపురానికి తరలివచ్చారు. జెడ్‌పి ఛైర్మన్ కవురు శ్రీనివాస్ దంపతులు కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ఛైర్మన్ కోరాడ శ్రీనివాస్, ఇఒ యాళ్ల సూర్యనారాయణ ట్రస్టీలు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ప్రగతి బాటలో.. కోపల్లె సొసైటీ

ప్రజాశక్తి - కాళ్ల



కోపల్లె సహకార బ్యాంకు

రాష్ట్ర సహకార సంఘం చరిత్రలోనే కోపల్లె విశాల సహకార పరపతి సంఘానిది ఒక సువర్ణ అధ్యాయం. 66 ఏళ్ల నుంచి ఈ బ్యాంకు ప్రగతి బాటలో పయనిస్తూ, ప్రజాసేవలో తరిస్తోంది. బ్యాంకు వ్యవస్థాపకుల స్ఫూర్తి అడుగడుగునా మూర్తిభవిస్తూ, అంకితభావం, క్రమశిక్షణ కలిగిన సిబ్బంది, ఛైర్మన్లతో సొసైటీ పురోగమిస్తోంది. సొసైటీ వ్యవస్థాపకులు మంతెన వెంకటపతిరాజు, దంతులూరి సూర్పరాజు, గాదిరాజు ఆనందరాజు, ముదుండి రామకృష్ణంరాజు, దంతులూరి రామరాజు, దంతులూరి బాపిరాజు, దంతులూరి సీతారామరాజు, దంతులూరి సత్యనారాయణరాజు, పాతపాటి సర్రాజు, దంతులూరి రంగరాజు, దంతులూరి కోటేశ్వరరాజు, నంద్యాల రామరాజు సొసైటీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

మంచి సంకల్పంతో..

మంచి సంకల్పంతో సహకార సంఘాన్ని ఎంతో ఉన్నతంగా నిర్వహించవచ్చని కోపల్లె విశాల సహకార పరపతి సంఘం నిరూపించింది. ఈ సొసైటీ రైతులకు విశిష్ట సేవలందించడంతోపాటు వినూత్న, సాంకేతిక ప్రయోగాలకు వేదికగా నిలిచింది. అన్ని హంగులు ఏర్పరుచుకుని పలువురి ప్రశంసలు అందుకుంది. వాణిజ్య బ్యాంకులకు దీటుగా ఈ సొసైటీ సేవలందిస్తోంది. సొసైటీ నిర్వహణ కార్పొరేట్ సొసైటీ అనేలా ఉంది. ప్రస్తుతం 2,469 మంది సభ్యులతో రూ.1,41,06,000 షేర్ ధనం కలిగి ఉంది.

1957 నుంచి సొసైటీ ఎన్నికలు ఏకగ్రీవం..

1956లో మంతెన వెంకటపతిరాజు 20 మంది సభ్యులతో సొసైటీని ఏర్పాటు చేశారు. సొసైటీ మొదటి అధ్యక్షులుగా మంతెన వెంకటపతి రాజు 1956లో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1959 నుంచి 1962 వరకూ దంతులూరి సూర్పరాజు అధ్యక్షులుగా పనిచేశారు. గాదిరాజు ఆనందరాజు 1963 నుంచి 1965 వరకూ, 1965 నుంచి 1967 ముదుండి రామకృష్ణంరాజు, 1967 నుంచి 1970 వరకూ దంతులూరి రామరాజు, 1971 నుంచి 1975 వరకూ దంతులూరి బాపిరాజు అధ్యక్షులుగా పనిచేశారు. 1975 నుంచి 1985 వరకూ దంతులూరి సీతారామరాజు, 1987 నుంచి 1990 వరకూ దంతులూరి సత్యనారాయణరాజు, 1992 నుంచి1995 వరకూ పాతపాటి సర్రాజు, 1995 నుంచి 2005 వరకూ దంతులూరి రంగరాజు, 2005 నుంచి 2013 వరకూ దంతులూరి కోటేశ్వరరాజు, 2013 నుంచి 2019 వరకూ నంద్యాల రామరాజు సొసైటీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికై పని చేశారు. అప్పటి నుంచి ఇప్పటివరకు 12 సార్లు సొసైటీ అధ్యక్షుల ఎన్నికలు ఏకగ్రీవం కావడం విశేషం. కోపల్లె, జక్కరం, పెదఅమిరం గ్రామాల నుంచి సొసైటీ అధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఆనవాయితీగా ఉంది. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 2019లో సొసైటీ అధ్యక్షులు ఎన్నికలు నిర్వహించకుండా త్రిసభ్య కమిటీల నియామకాలు నియమించారు. వేగేశ్న రవిరాజు 2019 నుంచి 2022 జులై వరకూ రెండు పర్యాయాలు త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా పనిచేశారు. ప్రస్తుతం వేగేశ్న జయరామకృష్ణంరాజు త్రిసభ్య కమిటీ ఛైర్మన్‌గా పనిచేస్తున్నారు.



మంతెన వెంకటపతి రాజు
సొసైటీ వ్యవస్థాపకులు

11 గ్రామాల రైతులకు సేవలు..

కోపల్లె, వేంపాడు, చినఅమిరం,పెదఅమిరం, జక్కరం, సీసలి, బొండాడ, బొండాడపేట, లక్ష్మీ నరసింహపురం, ఆనందపురం, మాలవానితిప్ప గ్రామాల రైతులు, ప్రజలకు సేవలు అందిస్తోంది. సొసైటీ ద్వారా ఎరువులు, పురుగు మందులు సొసైటీ పరిధిలో గ్రామాల ప్రజలకు సరసమైన ధరలకు అందిస్తున్నారు. ప్రస్తుత సొసైటీ త్రిసభ్య కమిటీ ఛైర్మన్ వేగేశ్న జయరామకృష్ణంరాజు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. కోపల్లె, జక్కరం, పెదఅమిరం, బొండాడ, సేసలి గ్రామాల్లో సొంత గోదాముల ద్వారా ఎరువులు, పురుగుమందులు నిల్వ చేసి రైతులకు విక్రయిస్తున్నారు.

వార్షిక టర్నోవర్ రూ.69.80 కోట్లు...

కోపల్లె సహకార బ్యాంకు 66 ఏళ్ల నుంచి ఏ గ్రేడ్ సొసైటీగా పేరుగాంచి లాభాల బాటలో పయనిస్తోంది. సొసైటీ వార్షిక టర్నోవర్ రూ.69.80 కోట్లు, సంఘం డిపాజిట్లు రూ.31.50 కోట్లు, డిసిసిబి బ్యాంక్ నందు వేసిన డిపాజిట్లు రూ.9 కోట్లు, డిసిసిబి నుంచి తీసుకున్న రుణాలు రూ.13.82 లక్షలు, సంఘం సభ్యులకు ఇచ్చిన రుణాలు రూ.36.98 కోట్లు. సంఘం రిజర్వు నిధులు రూ.13.07 కోట్లు, 2021-22లో సంఘం లాభాలు రూ.98 లక్షల 87 వేలు నికర లాభం వచ్చింది. ఆడిట్‌లో సొసైటీ ప్రతి సంవత్సరమూ ఏ గ్రేడ్ పొంది లాభాల బాటలో పయనిస్తోంది. డిపాజిట్లపై తొమ్మిది శాతం వడ్డీ అందిస్తుంది.

రైతులు, ప్రజలకు విస్తృత సేవలు సేవలందిస్తాం

వేగేశ్న జయ రామకృష్ణంరాజు,
త్రిసభ్య కమిటీ ఛైర్మన్, కోపల్లె సొసైటీ



కోపల్లె సహకార సంఘ ఛైర్మన్ పదవి రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. జగన్ ఆశయాలకు ఈ నామినేటెడ్ పదవులు చిన్నా, పెద్ద స్థాయి వరకు పదవులు చేయడానికి అర్హులని, పార్టీలో కష్టపడిన వారిని గుర్తించి పివిఎల్ నరసింహరాజు అవకాశం ఇవ్వడం ఆనందంగా ఉంది. వరి, ఆక్వా రైతులకు, ప్రజలకు సేవచేసే అవకాశం వచ్చింది .

అందరి సహకారంతో సొసైటీ అభివృద్ధి

జంపన సాయి గీత, సిఇఒ కోపల్లె సొసైటీ



సొసైటీ పరిధిలో ఉన్న సన్న ,చిన్న కారు, కౌలు రైతులకు రుణాలు అందిస్తున్నాం. తక్కువ ధరలకే ఎరువులు పురుగుమందులు విక్రయిస్తున్నాం. సొసైటీ ద్వారా పలు వ్యాపారాలు చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE KAIKALUR
I.A. No. 146, I.A. No. 147/2018
I.A.No.148/2022 in O.S.No.290/2018

Between:
Kuriseti Ravi Kishore ...Petitioner/Plaintiff
AND
1.Panthagani Swamy(Died).
2.Panthagani Sunitha.
3.Panthagani Venkata Rao.
4.Panthagani Daniel.
5.Panthagani Raju.
6.Panthagani Ramana.
...Respondents/Defendants

To,
R-3.Panthagani Venkata Rao, S/o.Late Swamy, Hindu, Cultivation, aged 46 years, R/o. Alluru Village of Mudinepalli Mandal, Eluru District, Kaikalur JCJC.,
R-4.Panthagani Daniel, S/o.Late Swamy, Hindu, Cultivation, aged 46 years, R/o. Alluru Village of Mudinepalli Mandal, Eluru District, Kaikalur JCJC.,

పై నెంబరు దావాలో చూపిన 1వ ప్రతివాది స్థానే అతని లీగల్ వారసులుగా 2 టూ 6 రెస్పాండెంట్లుగా చేర్చు పిటీషన్‌లో 3వ & 4వ రెస్పాండెంట్లకు శ్రీ కోర్టువారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినను 3వ & 4వ రెస్పాండెంట్లు నోటీసులు తీసుకునివుండలేదు. కాబట్టి పై నెంబరు దావా గురించి 3వ & 4వ రెస్పాండెంట్లకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్ననూ పై కోర్టువారి ఎదుట ది. 25-11-2022వ తేదీన ఉదయం గం|| 10-30 ని||లకు స్వయంగా గానీ, ప్లీడరు గారి ద్వారా గానీ, హాజరు అయి తెల్పుకొనవలెను. లేని ఎడల మీ పరోక్షమున దావా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:25-11-2022.

(శ్రీ అడివి వెంకట రమణ,
అడ్వకేట్, కైకలూరు,
(పిటీషనరు/వాది తరుపు న్యాయవాది)
సెల్ నెం.9441176997

పరిశ్రమల స్థాపనకు రుణాలు

జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఆదిశేషు

ప్రజాశక్తి - పాలకొల్లు

పరిశ్రమలు స్థాపించే వారికి రాష్ట్ర ప్రభుత్వం అనేక రాయితీలు, రుణాలు ఇస్తున్నట్లు జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వి.ఆదిశేషు చెప్పారు. పాలకొల్లు ఎంపిడిఒ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొందరు కలిసి క్లష్టర్ కింద ముందుకు రావాలని కోరారు. ఎక్కువ మంది ముందుకు వస్తే పారిశ్రామిక వాడలు కూడా ఏర్పాటు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉందని చెప్పారు. పరిశ్రమలు స్థాపించే వారికి తమ సంస్థ ఆర్థిక సహకారం అందిస్తుందని ఏలూరు ఎపిఎస్ఎఫ్‌సి డిజిఎం జి.శైలజారాణి చెప్పారు. చిన్న, మధ్య తరహ పరిశ్రమల స్థాపనకు యువత ముందుకు రావాలని కోరారు. ఈ సమావేశంలో ఏలూరు బ్రాంచి మేనేజర్ ఎం.శ్రీనాథ్, ఎంపిడిఒ సంగాని వెంకటేశ్వరావు, పాలకొల్లు ఛాంబర్ ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

దంతాల పట్ల శ్రద్ధ వహించాలి

లయన్స్ క్లబ్, విష్ణు దంత కళాశాల ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి - ఉండి



దంత పరీక్షలు చేస్తున్న విష్ణు దంత కళాశాల వైద్య సిబ్బంది

ప్రతి వ్యక్తి దంతాల పట్ల శ్రద్ధ తీసుకోవాలని వాంద్రం గ్రామ సర్పంచి దాసరి వెంకట కృష్ణ కోరారు. మండలంలోని వాంద్రం గ్రామంలో ఉండి లయన్స్ క్లబ్, విష్ణు దంత కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు క్లబ్ అధ్యక్షులు జి.రాము అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన దాసరి వెంకట కృష్ణ మాట్లాడుతూ దంతాల పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. వైద్య శిబిరానికి ఆర్థిక సాయం అందించిన దాత లయన్స్ క్లబ్ సభ్యులు ద్వారంపూడి నారాయణరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. సంఘ సేవ చేయటానికి తానెప్పుడు ముందు ఉంటానని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దంతాల పరీక్షల చేసి అవగాహన కల్పించటంతో పాటు బిపి పరీక్ష, పుచ్చిపోయిన దంతాలు తొలగించిన మందులు ఇచ్చారు. సుమారు 120 మందికి దంత పరీక్షలు చేశారు. ఉచితంగా వైద్య సేవలు అందించినందుకు విష్ణు వైద్య కళాశాల యాజమాన్యానికి, వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి కె.సీతారామరాజు, క్లబ్ ప్రతినిధులు రుద్రరాజు నరసరాజు, గాదిరాజు రంగరాజు, పెన్మెత్స కృష్ణంరాజు, సత్తి బ్రహ్మారెడ్డి, కన్నెగంటి రూత్‌కళ, బొండాడ బ్రహ్మానందం, వైద్య కళాశాల సిబ్బంది, క్యాంపు ఆర్గనైజర్ రవివర్మ పాల్గొన్నారు.

హార్టీసెట్-22 ర్యాంకులు విడుదల

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వెంకట్రామన్నగూడెం డాక్టర్ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వ విద్యాలయం అక్టోబర్ 12వ తేదీన నిర్వహించిన హార్టీసెట్ -22 పరీక్షల ర్యాంకులను గురువారం విశ్వ విద్యాలయం ఉప కులపతి డాక్టర్ తోలేటి జానకిరామ్ విడుదల చేశారు. ఈ పరీక్షలో ఉత్తమ ఫలితాలు పొందిన వారు బిఎస్‌సి హానర్స్ నాలుగు సంవత్సరాల కోర్సులో చేరేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు. నాలుగు ప్రభుత్వ, ఏడు ప్రయివేట్ ఉద్యాన పాలిటీ పాలిటెక్నిక్ కళాశాల నుంచి మొత్తం 382 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా అందరూ ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. రామచంద్రపురం ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాలకు చెందిన సత్యగణేష్ మొదటి ర్యాంకును, కలికిరి కళాశాలకు చెందిన పింజారి షరీఫ్ రెండో ర్యాంకు, మిద్దె ప్రణీత్ కుమార్ మూడో ర్యాంకును సాధించినట్లు తెలిపారు. మొదటి 20 ర్యాంకుల్లో పది ర్యాంకులను రామచంద్రపురం ఉద్యాన పాలిటెక్నిక్ కళాశాల, ఆరు ర్యాంకులను కలికిరి ఉద్యాన పాలిటెక్ పాలిటెక్నిక్ కళాశాల సాధించినట్లు ఉప కులపతి తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ వి.స్వామి, డీన్ ఆఫ్ హార్టికల్చర్ ఎస్.పద్మావతమ్మ, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎల్.నారమ్‌రాయుడు, డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ ఎస్.సూర్యకుమారి పాల్గొన్నారు.

క్రీడా మైదానాల ప్రయివేటీకరణ సరికాదు

ప్రజాశక్తి - పెనుమంట్ర

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ స్టేడియాలను పే అండ్ ప్లే పేరుతో ప్రయివేట్ కాంట్రాక్టర్లకు లీజుకు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి చింతపల్లి మావో అన్నారు. పొలమూరు హైస్కూల్‌లో క్రీడా మైదానాన్ని ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు ఇచ్చేందుకు అధికారులు టెండర్లు కూడా జారీ చేశారని చెప్పారు. షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులను సైతం ప్రయివేట్ వ్యక్తులకు ఇచ్చేందుకు టెండర్ పిలిచారన్నారు. ప్రతి మండల కేంద్రంలో ఒక క్రీడా మైదానాన్ని మంజూరు చేయాల్సింది పోయి, ఉన్న వాటిని ప్రయివేటీకరణ చేయడం చాలా దారుణమని చెప్పారు. దీనిని జిల్లా క్రీడాకారులు, క్రీడా అభిమానులు తీవ్రంగా వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ పొలమూరు కమిటీ సభ్యులు కేత ప్రమోద్, పి.దుర్గాప్రసాద్, కొంతమంది క్రీడాకారులు పాల్గొన్నారు.

ఘనంగా బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు వేడుక

మొగల్తూరు :మండల కేంద్రం మొగల్తూరులోని గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతంలో జనసేన పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొమ్మిడి నాయకర్ పుట్టినరోజు వేడుకలను గురువారం రాత్రి అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన కేకును నాయకర్ కట్ చేసి ప్రజలకు పంపిణీ చేశారు.

దస్తావేజులు పోయినవి

నా క్లయింటు ఏలూరు మండలం, ఏలూరు బస్తీ, ఆమం సింహాచలం వీధి కాపురస్తులు **సమ్మెట పూర్ణయ్య, తండ్రి: శ్రీరామమూర్తి** తెలియజేయునది.., ది.07-11-2022వ తేదీన ఏలూరు నుండి మల్కపురం (పాలగూడెం) గ్రామమునకు ఆయన బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్ళు తుండగా నా క్లయింటు యొక్క ఒరిజినల్ దస్తావేజులు నెం. 6565/2012 ఒక కవరులో పెట్టుకొని వెళ్ళుచుండగా మార్గం మధ్యలో పాలగూడెం గ్రామం నందు పడిపోయినవి. చుట్టు ప్రక్కల ఎంత వెతికినా దొరికలేదు. ఎవరికైనా దొరికినచో క్రింది చిరునామాకు అందచేయగలరు.

సి.వి.శ్రీనివాస శాస్త్రి
అడ్వకేట్, టాటా సెల్ టవరు ఎదురుగా,
కండ్రికగూడెం, తంగెళ్ళమూడి,
ఏలూరు-534005. సెల్: 98482 73389

PUBLIC NOTICE
IN THE COURT OF THE JUNIOR CIVIL JUDGE :: BHIMADOLE :: WEST GODAVARI DISTRICT
O.S.No.136/2021

Between:
Maganti Srirama Janardhanarao ***...Plaintiff***
AND
Nannapaneni Phanichakravarthy ***...Defendant***

Whereas, the plaintiff filed the suit for recovery of the amount due under the suit promissory note, whereas the Hon'bel Court was pleased to ordered notice to you, therefore you are informed to appear before the **Hon'ble Court on 28-11-2022 at 10:30 A.M.** and state your objections if any, else the matter will be decided according to Law.

PYDI VENKATA RAJU
Advocate, Eluru.
Cell: 98851 99811

SUIT SUMMON
In the Court of the Honourable Junior Civil Judge Cum JFCM at Chintalapudi
O.S. No. 72/2020

Between:
Sri Tammineni Subba Rao ***...Plaintiff***
AND
Sri Ganta Venkata Ramakrishna ***...Defendant***

NOTICE

To:
Sri Ganta Venkata Ramakrishna, S/o. Satyanarayana, D.No. 7-17-4, Pathuru Kamavarapukota Village & Mandal, West Godavari District, Chintalapudi Jr.C.J.C.

Whereas the plaintiff filed the above suit for recovery of the Promissory Note Amount whereas the Summons sent to Defendant above are not served on him, Whereas the Hon'ble Court ordered Summons to Defendant by means of Publication; You are hereby called upon to make appearance either personally or through Counsel **on 16-12-2022 at 10.30 A.M.** before the Hon'ble Court and are hereby directed to file on that day w Written Statement of your defense if any. Lest the above petition will be decided exparte.

BALUSU NAGESWARA RAO
Advocates for Plaintiff
Eluru Chintalapudi
Dt. 17-11-2022 Cell: 94403 91568

ఆర్‌టిసి ఉద్యోగులకు సత్కారం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

అక్టోబర్ నెలలో విశేష ప్రతిభ చూపి ఇంధనం పొదుపు చేసిన డ్రైవర్లను, అధిక ఆదాయం సాధించిన కండక్టర్లను గురువారం తాడేపల్లిగూడెం ఆర్‌టిసి డిపోలో నిర్వహించిన అభినందన సమావేశంలో సన్మానించినట్లు డిపో మేనేజర్ మూర్తి తెలిపారు. డ్రైవర్లు ఎన్ఎన్‌వి.కుమార్, వైవిఎస్.రాజు, ఆకుల సూర్యారావు, కండక్టర్లు ఎన్.ధనలక్ష్మి, ఆర్‌వి.ఆంజనేయులు, జి.మస్తానయ్యలకు నగదు బహుమతి, అభినందన పత్రాలను బహూకరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మూర్తి మాట్లాడుతూ మర్యాదపూర్వక ప్రవర్తనతో ప్రయాణికుల మన్ననలు పొందుతూ సంస్థ ఆదాయం పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజినీర్ దివ్య, ట్రాఫిక్ సూపర్‌వైజర్ సురేష్ పాల్గొన్నారు.

ఆవు మజ్జిగతో సాగు ఆశాజనకం

ప్రజాశక్తి - ఆచంట

అచంటలో ఆదర్శ రైతు చిలుకూరి విశ్వేశ్వరరావు, సత్యవతి దంపతులు గో ఆధారిత వనరులతో వ్యవసాయం చేస్తున్నారు. పంటను పాలకొల్లు వ్యవసాయశాఖ ఎడిఎ పార్వతి గురు వారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ ఎంటియు 1318 రకం వరిపం టకు ఎరువులు, పురుగుమందులు వాడలేదని, కేవలం పులిసిన ఆవు మజ్జిగ, ఇంగువ వినియోగిం చారని చెప్పారు. అయినప్పటికీ పంట చాలా ఏపుగా, దృఢంగా ఉందన్నారు. ఈ విధమైన సాగు వల్ల పర్యావరణ రక్షణతో పాటు, ప్రజలకు మంచి ఆరోగ్యకరమైన ఆహారం అందించేందుకు వీలుం టుందన్నారు. ఈ విషయాన్ని జిల్లా ఉన్నతాధి కారుల దృష్టికి తీసుకెళ్తానని పార్వతి తెలిపారు.

ప్రకటన
మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (కృష్ణా జిల్లా)
I.P. No. 1/2022

బిట్వీన్:
నాగనబోయిన వెంకట సుబ్బారావు **-పిటీషనర్**
మరియు
బొడావుల సత్యమ్మ, వగైరాలు **-రెస్పాండెంట్స్**
టూ:
5వ రెస్పాండెంట్:
చిట్టజల్లు నాగజ్యోతి, వైఫ్ ఆఫ్: జయరత్న కుమార్, హిందూ, వయస్సు 38 సం||లు, గృహిణి, ప్రోపర్టీస్, అడ్రస్: డోర్ నెం. 11/332, లీలామహల్ రోడ్, గుడివాడ టౌన్, గుడివాడ మండలం, కృష్ణా జిల్లా.

పై నెంబరు పిటీషనరు దాఖలు చేసిన ఐ.పి.లో 5వ రెస్పాండెంట్ అయిన మీకు ఐ.పి. నోటీసులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా మరియు పోస్టల్ సర్వీస్ ద్వారా పంపియున్నను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు **ది. 30-11-2022వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టులో స్వయంగా గాని లేదా మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు విచారించి తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 30-11-2022

అడ్డగర్ల రాంబాబు, న్యాయవాది
కైకలూరు, కృష్ణా జిల్లా, సెల్:9866045502

ప్రకటన
మహారాజశ్రీ కైకలూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో (కృష్ణా జిల్లా)
I.P. No. 06/2019

బిట్వీన్:
రామోజ్ సంతోష్‌కుమార్ **-పిటీషనర్**
మరియు
ఎస్.కె.యూసఫ్ ఖాలే, వగైరాలు **-రెస్పాండెంట్స్**
టూ:
1వ, 4వ మరియు 5వ రెస్పాండెంట్స్:
1. ఎస్.కె.యూసఫ్ ఖాలే, సన్ ఆఫ్: యూసఫ్ ఖాన్, ముస్లిం, వయస్సు 55 సం||లు, ప్రోపర్టీస్, అడ్రస్: పెద్ద మసీదు సెంటర్, అపోజిట్: బురాన్‌పుద్దీన్ బాబా వీధి, హౌస్ నెం. 133, వీధి నెం. 500, ఎస్.ఎల్.పి. ఇస్లాం పేట, రేపల్లె, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా.
4. కూరపాటి వెంకట్రావు, సన్‌ఆఫ్: వెంకట రత్నం, హిందూ, వయస్సు 43 సం||లు, ప్రోపర్టీస్, అడ్రస్: డోర్ నెం. 2-9ఎ, హైస్కూల్ రోడ్ దగ్గర, ఒలేరు, రేపల్లె, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా.
5. చావలి మహేష్‌కుమార్, సన్‌ఆఫ్: శివ, హిందూ, వయస్సు 30 సం||లు, ప్రోపర్టీస్, అడ్రస్: ఓల్డ్ టౌన్, ఓల్డ్ శివాలయం టెంపుల్, అంకమ్మ చెట్టు, రేపల్లె, రేపల్లె మండలం, గుంటూరు జిల్లా.

పై నెంబరు పిటీషనరు దాఖలు చేసిన ఐ.పి.లో 1వ, 4వ మరియు 5వ రెస్పాండెంట్స్ అయిన మీకు ఐ.పి. నోటీసులు శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు ఎన్ని పర్యాయములు మీకు కోర్టు ద్వారా మరియు పోస్టల్ సర్వీస్ ద్వారా పంపియున్నను మీరు ఉద్దేశ్యపూర్వకముగా తీసుకొనక కాలయాపన చేయుచున్నందున, పై కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పేపరు ప్రకటన ద్వారా ఉత్తర్వులు జారీ చేసియున్నారు. కావున మీరు **ది. 15-12-2022వ తేదీన ఉదయం గం|| 10.30 ని||లకు** పై కోర్టులో స్వయంగా గాని లేదా మీ తరుపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమందు విచారించి తీర్మానించగలరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా తేది: 15-12-2022

అడ్డగర్ల రాంబాబు, న్యాయవాది
కైకలూరు, కృష్ణా జిల్లా, సెల్:9866045502

మునిసిపల్ ఆఫీస్-పాలకొల్లు
ఆర్.ఓ.సి.నెం. 78/2021/ఇ1 తేది:17-11-2022
ఇ-ప్రోక్యూర్‌మెంటు టెండరు నోటీసు

పాలకొల్లు పురపాలక సంఘము పరిధిలో నందు 15వ ఆర్థిక ప్రణాళిక సంఘ గ్రాంటు నిధులతో సి.సి.రోడ్డు నిర్మాణం నిమిత్తం (1 పనికి) అంచనాలు విలువ సుమారు రూ.49,96,000/-లతో మరియు GGMP నిధులతో సి.సి.డ్రైన్స్ మరియు కల్వర్ట్స్ నిర్మాణం నిమిత్తం (2 పనులకు) గాను అంచనాలు విలువ సుమారు రూ.8,49,000/-లతో పురపాలక సంఘ సాధారణ నిధులతో సి.సి.రోడ్డులు, సి.సి. డ్రైన్స్ మరియు కల్వర్ట్స్ నిర్మాణం నిమిత్తం (5 పనులకు) గాను అంచనాలు విలువ సుమారు రూ.69,20,500/-లతో ఇ-ప్రోక్యూర్ మెటు ద్వారా టెండర్లు కోరడమైనది. టెండరు షెడ్యూలు ఇ-ప్రోక్యూర్ మెంటు మార్కెట్ నందు ది. 18-11-2022 తేదీ సాయంత్రం 4:00 ని||ల నుండి లభించును.

మిగిలిన వివరములు ఇ-ప్రోక్యూర్ మెంటు మార్కెటు www.tender.apeprocurement.gov.in లేదా కమీషనరు, పాలకొల్లు పురపాలక సంఘము, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా వారిని సంప్రదించగలరు.

సం/- **యన్.ప్రమోద్ కుమార్,** యమ్.ఏ.,
మునిసిపల్ కమీషనరు, పాలకొల్లు పురపాలక సంఘం